సాక్షి

అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం । 4 । సెప్టెంబర్ । 2022

కుండపోతగా వర్షం

సాక్షి, పాడేరు/హుకుంపేట: జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసింది. మండలంలోని మినుములూరు నుంచి పాడేరు ఘాట్ రోడ్డులోని వంట్లమామిడి ప్రాంతం వరకు వాహన చోదకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాడేరు పట్టణంతో పాటు సమీప గ్రామాల్లో రాత్రి వరకు వర్షం కురుస్తూనే ఉంది. ఏజెన్సీలోని పలు చోట్ల పిడుగులు పడడంతో ప్రజలు భయాందోళన చెందారు. కొయ్యూరు మండలంలో కాలువలు ఉధృతంగా ప్రవహించాయి. హుకుంపేట మండలంలో పలు చోట్ల కల్వర్టుల మీదుగా వరద నీరు ప్రవహించింది. పెదగరువు–మాసాడ గ్రామాల మధ్య ఉన్న కల్వర్టుపై వరద నీరు ప్రవహించడంతో ఇరువైపుల వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. రాళ్లగెడ్డ, దిగుడుపుట్టు, మత్స్యగెడ్డలో వరద ప్రవాహం అధికమైంది. డుంబ్రిగుడ మండల కేంద్రంతో పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది.


మాసడ వద్ద వంతెన మీద నుంచి ప్రవహిస్తున్న గెడ్డ

న్యూస్‌రీల్

సచివాలయాల్లో ప్రతి రోజూ స్పందన

● డీఎల్‌పీవో పి.ఎస్.కుమార్


మాట్లాడుతున్న డీఎల్‌పీవో కుమార్

కొయ్యూరు: సచివాలయాల్లో ప్రతి **రోజూ స్పందన** కార్యక్రమాన్ని నిర్వహించాలని పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి(డీఎల్‌పీవో) పి.ఎస్. కుమార్ ఆదేశించారు. డౌనూరు సచివాలయాన్ని ఆయన శనివారంసందర్శించి, సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్పందన కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తే చాలా వరకు సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. సచివాలయాల సిబ్బంది ఉదయం గ్రామాలను సందర్శించి, మధ్యాహ్నం కార్యాలయంలో అందుబాటులో ఉండాలన్నారు. పంచాయతీలో ఉన్న ప్రతి గ్రామాన్ని సచివాలయ సిబ్బంది సందర్శించాలని తెలిపారు. పగటి పూట వీధిలైట్లు వెలిగితే ఆ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూలపేటలో చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలని ఈవోపీఆర్‌డీ పైడినాయుడును ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, సర్పంచ్‌లకు గౌరవ వేతనం విడుదలకు కార్యదర్శులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డౌనూరు,మూలపేట సర్పంచ్‌లు పొట్టిక భవానీ,రావుల వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

జంతు జాతుల సంరక్షణ సామాజిక బాధ్యత

● జీవవైవిధ్య మండలి చైర్మన్ బి.ఎం.కె.రెడ్డి


మాట్లాడుతున్న జీవవైవిధ్య మండలి చైర్మన్ రెడ్డి

మారేడుమిల్లి: అంతరించిపోతున్న మొక్కలు, జంతుజాతులను సంరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జీవవైవిధ్య మండలి చైర్మన్ బి.ఎం.కె.రెడ్డి అన్నారు. అంతరించిపోతున్న మొక్కలు, జంతు జాతులపై ఆంధ్రప్రదేశ్ జీవ వైవిధ్య మండలి, బొటానికల్, జువాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ బ్యూరో ఆఫ్ ప్లాంట్ జెనెటిక్ రిసోర్సెస్ సంయుక్తంగా స్థానిక రిసార్ట్స్‌లో శనివారం అవగాహన సదస్సు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో రెడ్డి మాట్లాడుతూ అడవుల్లో జంతు జాతులను స్వేచ్ఛగా జీవించనివ్వాలన్నారు. పర్యావరణం గురించి తరువాతి తరాల వారికి కూడా అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అడవులతో మమేకమై జీవించే గిరిజనులు ప్రధానపాత్రను పోషించాలని చెప్పారు. జీవవైవిధ్య మండలి సెక్రెటరీ పి.వి.చలపతిరావు, శాస్త్రవేత్తలు ఎల్.రాసింగం, కరతుపాండి, శివరాజ్, కల్యాణి, రీసెర్చ్ సైంటిస్ట్ బి.జానకీ రామ్, డీఎఫ్‌వో నిషాకుమారి, రేంజ్ అధికారి దుర్గాకుమార్ పాల్గొన్నారు.

అనంతగిరి, లంగుపర్తి పీహెచ్‌సీల తనిఖీ


అనంతగిరి పీహెచ్‌సీలో వైద్యాధికారితో మాట్లాడుతున్న విశ్వేశ్వరరావు

అనంతగిరి: మండలంలో అనంతగిరి, లంగుపర్తి పీహెచ్‌సీలను జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ విశ్వేశ్వరరావు శనివారం తనిఖీ చేశారు. ముందుగా రెండు పీహెచ్‌సీల పరిధిలోని క్షయ వ్యాధిగ్రస్తుల వివరాలపై ఆరా తీశారు. రికార్డులను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. అనంతరం నాడు–నేడు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాలను పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని చెప్పారు.


మూగజీవాల ఆరోగ్య నేస్తం

1962 టోల్ ఫ్రీ నంబర్


గేదెకు చికిత్స చేస్తున్న పశువైద్య సిబ్బంది

● డాక్టర్ వైఎస్సార్ సంచార పశువైద్యంతో సత్ఫలితాలు
● అత్యవసర చికిత్స అందిస్తున్న ప్రభుత్వం

డుంబ్రిగుడ: మూగజీవాలకు ప్రత్యేకంగా అత్యవసర వైద్యమందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిన డాక్టర్ వైఎస్సార్ సంచార పశువైద్యసేవ సత్ఫలితాలనిస్తోంది. నియోజకవర్గానికి ఒకటి చొప్పున అందుబాటులోకి వచ్చిన సంచార పశువైద్య సేవ వాహనాల ద్వారా పశువులకు నిత్యం అత్యవసర వైద్యం అందుతోంది. పాడి రైతులు 1962 నంబరుకు కాల్ చేసిన వెంటనే సంబంధిత వాహనాల్లో సిబ్బంది గ్రామాలకు చేరుకుని మూగజీవాలకు చికిత్స అందిస్తున్నారు. పశువులు అధికంగా వ్యాధుల బారిన పడే ప్రస్తుత కాలంలో చికిత్స నిమిత్తం ఆస్పత్రులకు తీసుకెళ్లాల్సిన అవస్థలు రైతులకు తప్పాయి. సేవలు ప్రారంభించిన మూడు నెలలకే జిల్లాలో 1823 పశువులకు వైద్యం అందించారంటే ఈ వాహనాల ద్వారా ఎలాంటి ప్రయోజనం చేకూరుతందో అర్థమవుతుంది.


డాక్టర్ వైఎస్సార్ సంచార పశువైద్య సేవ వాహనం

మే 19 నుంచి అందుబాటులో సేవలు

డాక్టర్ వైఎస్సార్ సంచార పశువైద్య సేవలను ఈ ఏడాది మే 19వ తేదీ నుంచి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆవులు,మేకలు,గొర్రెలు, గేదెలు,ఎద్దులు,కుక్కలు,కోళ్లకు గత మూడు నెలలుగా ఈ సంచార వాహనాల ద్వారా అత్యవసర చికిత్స అందిస్తున్నారు. కాల్ చేసిన వెంటనే వాహనాల ద్వారా పశువులున్న గ్రామానికే చేరుకుని అత్యవసరమైన చికిత్స అందించడమే లక్ష్యంగా ఈ సేవలను ప్రభుత్వం ప్రాంభించింది. దీని కోసం 1962 టోల్ ఫ్రీ నంబరును అందుబాటులోకి తెచ్చింది. ప్రారంభించిన నాటి నుంచి సంచార వాహనాల ద్వారా సంబంధిత సేవలను నిరాటంకంగా అందిస్తున్నారు.

మండలాల వారీగా అందించిన అత్యవసర సేవలు

మండలాలు	మూగజీవాల సంఖ్య		
అరకులోయ	152	చింతపల్లి	22
అనంతగిరి	120	జీకే వీధి	25
డుంబ్రిగుడ	198	కొయ్యూరు	127
హుకుంపేట	152	రంపచోడవరం	78
పెదబయలు	107	గంగవరం	124
ముంచంగిపుట్టు	178	రాజవొమ్మంగి	114
పాడేరు	45	మారేడుమిల్లి	115
జి.మాడుగుల	123	దేవీపట్నం	26
		అడ్డతీగల	117

ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గ్రామాల్లోకి వెళ్లి మూగజీవాలకు వైద్యసేవలందిస్తున్నారు. వాహనాల్లో పైలట్‌తో పాటు ఓ డాక్టర్,కాంపౌండర్ అందుబాటులో ఉంటారు.మందులు కూడా వాహనాల్లో ఉంటాయి. వ్యాక్సిన్ల స్టోరేజీ కోసం ప్రత్యేకంగా ఫ్రీజర్ బాక్సులు ఏర్పాటు చేశారు.

సేవలివే ..

● సంచార పశువైద్య సేవ ద్వారా ప్రాణాంతకమైన వ్యాధులకు చికిత్స అందిస్తారు.
● పాము కాటుకు గురైన పశువులకు తక్షణమే వైద్యం అందిస్తారు.
● పశువులు ప్రమాదాలు, విద్యుత్ షాక్, పిడుగుపాటుకు గురైనప్పుడు, కాల్షియం లోపం ఏర్పడినప్పుడు అత్యవసరంగా చికిత్స చేస్తారు.ఆయా ప్రదేశాల్లో నయం కానప్పుడు వాహనాల్లో దగ్గర్లోని ఆస్పత్రులకు తీసుకెళ్లి వైద్యం చేస్తారు. వాహనాల్లోకి పశువులను ఎక్కించడానికి హైడ్రాలిక్ లిఫ్ట్ సౌకర్యం అందుబాటులో ఉంది.ఈ సౌకర్యాలతో గత మూడు నెలలుగా గ్రామాలతో పాటు పట్టణాల్లోని మూగజీవాలకు అత్యవసర చికిత్స అందిస్తున్నారు.దీంతో పశువుల మరణాల సంఖ్య గణనీయంగా తగ్గిందని వైద్యాధికారులు,రైతులు చెబుతున్నారు.

సేవలకు మంచి స్పందన



ప్రభుత్వం ప్రారంభించిన డాక్టర్ వైఎస్సార్ సంచార పశువైద్య సేవలకు పాడి రైతుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ప్రతి రోజు ఒక్కో వాహనానికి సరాసరి 3 నుంచి 6 కాల్స్ వస్తున్నాయి. అరకు నియోజక వర్గంలో అందుబాటులోకి వచ్చిన వాహనాల ద్వారా గత మూడు నెలల్లో 1823 పశువులకు అత్యవసర సేవలు అందించడంతో మరణాల సంఖ్య గణనీయంగా తగ్గింది.రైతులు టోల్ ఫ్రీ నంబర్ 1962కి కాల్ చేయడం ద్వారా సేవలను పొందవచ్చు.

– అశ్వత్థామ,
ఏడీ పశుసంవర్ధక శాఖ, అరకులోయ

నోటరీ అఫిడవిట్ లేకుండా మ్యుటేషన్

కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం

సాక్షి,పాడేరు : గిరిజనులకు వారసత్వంగా సంక్రమించే భూములను మ్యుటేషన్ చేయడానికి నోటరీ కోసం పట్టుపట్టకూడదని కలెక్టర్ సుమిత్ కుమార్ రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భూపట్టాదారు పాసుపుస్తకాల చట్టం 1971, సీసీఎల్ఏ వీడియో కాన్ఫరెన్స్‌లో జారీ చేసిన సూచనల ప్రకారం మ్యుటేషన్‌కు నోటరీ అఫిడవిట్ అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. వెబ్‌ల్యాండ్ కింద మ్యుటేషన్ దరఖాస్తులు ప్రాసెస్ చేయడానికి నోటరీ అఫిడవిట్ సమర్పించాలని తహసీల్దార్లు పట్టుపడుతున్నారని రైతులు కలెక్టర్ దృష్టికి తేవడంతో ఆయన స్పందించారు. వెబ్‌ల్యాండ్ అడంగల్ మ్యుటేషన్ కోసం కుటుంబ సభ్యుల సభ్యత్వ ధ్రువీకరణ జారీ విషయంలో సీసీఎల్ఏ వీడియో కాన్ఫరెన్స్‌లో చేసిన సూచనలు అమలు చేయాలన్నారు. దరఖాస్తుదారులకు మ్యుటేషన్ ధ్రువీకరణ పత్రంతో పాటు కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం జారీ చేయాలని తెలిపారు. మ్యుటేషన్ దరఖాస్తుతో పాటు కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం సమర్పిస్తే విచారణ అవసరం లేదన్నారు. దరఖాస్తుదారునికి మ్యుటేషన్ అర్హత ఉన్నదీ లేనిదీ రుజువు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని తెలిపారు. దరఖాస్తుదారుడు మరణించిన వ్యక్తికి చట్టపరమైన వారసుడు కానప్పుడు మాత్రమే మ్యుటేషన్ దరఖాస్తును తిరస్కరించాలని సూచించారు. ఈ ఉత్తర్వులను పక్కాగా అమలు చేయాలని, ఆదేశాలను ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

ఆవుపై పులిదాడి

భయాందోళనలో పెదరాభ గ్రామస్తులు


పులి దాడిలో గాయపడిన ఆవు

అనంతగిరి: మండలంలోని రొంపల్లి పంచాయతీ పెదరాభ గ్రామ సమీపంలో ఓ ఆవుపై శనివారం పులి దాడి చేసి గాయపరిచింది. పెదరాభ గ్రామస్తులు తమ పశువులను గ్రామ సమీపంలోకి మేతకు తోలుకు వెళ్లారు. ఆ మందలోని ఓ ఆవుపై పులి దాడిచేసింది. గమనించిన పశువుల కాపరులు పెద్దగా కేకేలు వేయడంతో ఆవును విడిచిపెట్టి పులి అటవీ ప్రాంతంవైపు పరుగుతీసింది. గ్రామ సమీపంలోని పులి సంచరించడంతో పెదరాభ గ్రామస్తులతో పాటు సమీపంలోని ముల్వవలస, కొత్త కాలనీ గిరిజనులు భయాందోళన చెందుతున్నారు. సర్పంచ్ చిరంజీవికి గ్రామస్తులు సమాచారం అందించారు.

గంజాయితో జీవితాలు నాశనం

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి : కలెక్టర్, ఎమ్మెల్యే

జి.మాడుగుల: గంజాయి సాగు, రవాణా కారణంగా గిరిజనుల జీవితాలు నాశనమవుతున్నాయని, దానిని విడిచిపెట్టి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, పాడేరు ఇన్‌చార్జి ఏఎస్పీ ప్రతాప్ శివకిశోర్ తెలిపారు. గంజాయి సాగుకు ప్రత్యామ్నాయంగా ఇతర పంటల ప్రోత్సాహ కార్యక్రమాన్ని మండలంలోని సుర్మతిలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గంజాయి సాగుకు బదులుగా కొబ్బరి, నిమ్మ, నారింజ తదితర పంటలు పండించి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని వారు తెలిపారు. ప్రభుత్వపరంగా అందించే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన అమాయక గిరిజన యుకులు జైళ్లలో మగ్గుతున్నారని, ఇక నుంచి ఈ పరిస్థితి మారాలని వారు తెలిపారు. మండలంలో బొయితిలి, సుర్మతి, భీరం పంచాయతీల్లో 400 మందికి కొబ్బరి,


సుర్మతిలో మొక్కలు అందజేస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

నిమ్మ, నారింజ, మొక్కలను పంపిణీ చేశారు. 90శాతం సబ్సిడీపై విత్తనాలు అందిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, ఎంపీపీ కొర్రా పద్మ, తహసీల్దార్ అప్పలస్వామి, సీఐ సత్యనారాయణ, పాడేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎం.గాయత్రి,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సురభంగి రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు సన్యాసిదొర, అప్పలకొండ, సర్పంచ్ సూరిబాబు, పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి మత్స్యకొండం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల నష్టంపై నివేదిక ఇవ్వాలి


రేఖపల్లిలో స్టాల్‌ను పరిశీలిస్తున్న పీడీ సూర్యలక్ష్మి

ఐసీడీఎస్ పీడీ సూర్యలక్ష్మి

వీఆర్‌పురం: వరద ముంపునకు గురైన అంగన్‌వాడీ కేంద్రాల పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.సూర్యలక్ష్మి ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం వీఆర్ పురం,కూనవరం మండలాల్లోని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ముంపునకు గురైన సమయంలో ఆయా కేంద్రాల్లో జరిగిన నష్టంపై లిఖిత పూర్వకంగా నివేదిక ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. రేఖపల్లి కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వడ్డిగూడెం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. తహసీల్దార్ ఎస్.శ్రీధర్, సీడీపీవో ఐ.విమల, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ కారం లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు వాళ్ల రంగారెడ్డి పీడీకి వినతి పత్రం అందజేశారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఇద్దరు ఎంపిక

పెదబయలు/అరకులోయ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉత్తమఉపాధ్యాయ అవార్డులకు జిల్లానుంచి ఇద్దరు ఎంపికయ్యారు. పెదబయలు గిరిజనసంక్షేమఆశ్రమ బాలుర పాఠశాల–1 ప్రధానోపాధ్యాయుడు టి.నాగేశ్వరరావు, అరకులోయ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు(పీడీ) పాంగి సూరిబాబు అవార్డులకు ఎంపికయ్యారు. పెదబయలు మండలానికి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం ఇదే ప్రథమం. నాగేశ్వరరావును అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం పెదబయలు మండల అధ్యక్ష కార్యదర్శులు చెండా బాలకృష్ణ, జి.ప్రసాద్, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

అవార్డు వస్తుందని అనుకోలేదు

తనకు ఈ ఏడాది అవార్డు వస్తుందని అనుకోలేదని ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన నాగేశ్వరరావు తెలిపారు. ముంచంగిపుట్టు మండలం పెదగూడలో 2001లో ఆయన ఉపాధ్యాయుడిగా చేరారు. 2011లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. 2012 ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొందారు. పోటీ పరీక్షలకు విద్యార్థులను తీర్చిదిద్దినందుకుగాను 2014లో గోదావరి ఎడ్యుకేషన్ సంస్థ స్పెషల్ అవార్డు అందజేసింది. 2018లో ఐటీడీఏ అవార్డు, 2019లో జిల్లా స్థాయిలో బెస్ట్ హెచ్ఎం అవార్డు, ఇదే ఏడాది మదర్ థెరీసా ఫౌండేషన్ నుంచి గురుబ్రహ్మ అవార్డు పొందారు. 2021లో కరోనా సమయంలో పేదలకు సాయం చేసినందుకుగాను విశిష్ట పురస్కారం లభించింది. ఇదే ఏడాది హుకుంపేటలో విద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్దినందుకు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు పొందారు. 2011 నుంచి 2019 టెస్ట్‌బుక్స్ రాశారు. ఆయన పనిచేసిన పాఠశాల 2019–2020 విద్యా సంవత్సరంలో బెస్ట్ స్కూల్‌గా ఎంపిక కావడంతో అవార్డు అందుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం ఆనందంగా ఉందని నాగేశ్వరరావు తెలిపారు.

ఆనందంగా ఉంది

ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికకావడం ఆనందంగా ఉందని అరకులోయ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సూరిబాబు తెలిపారు. పాడేరు మండలం పాడేరు గ్రామానికి చెందిన సూరిబాబు 2000 సంవత్సరంలో ఉపాధ్యాయుడిగా విధుల్లో చేరారు. 2004 సంవత్సరంలో డివిజన్‌స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా, 2015 సంక్రాంతి సంబరాల సందర్భంగా ఐటీడీఏ పరిధిలో డివిజన్‌స్థాయి ఉత్తమ ఉధ్యాయుడిగా ఎంపికయ్యారు. 2018 రాష్ట్రస్థాయి ఉత్తమ విద్యా భూషణ్ అవార్డు, ఇదే ఏడాది జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. 2019 సంవత్సరంలో లోకుల గాంధీతోడు ట్రస్ట్ నుంచి డివిజన్ స్థాయి అవార్డు పొందారు.


టి.నాగేశ్వరరావు


పాంగి సూరిబాబు

సండే క్లాసిఫైడ్స్

Automobiles

DRIVING SCHOOL

■ ప్రభుత్వ లైసెన్స్ పొందిన ఓం శ్రీ సాయిరాం లేడీస్ స్కూటర్ డ్రైవింగ్ స్కూల్ ESTD : 2000 స్త్రీలకు సంస్కారవంతమైన నమ్మకమైన శిక్షణకై సంస్థ॥ లక్ష్మీ భవాని సీనియర్ డ్రైవర్. ఫోన్ : 94409 93418, 94404 27769 [V- 5201]

Education

DISTANCE EDUCATION

■ A.U డిస్టెన్స్ ఎడ్యుకేషన్ డిగ్రీ మరియు పీజీ అడ్మిషన్స్ జరుగుచున్నవి. ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ డైరెక్ట్ 10th మరియు Inter One sitting అడ్మిషన్లు జరుగుచున్నవి. ఫోన్: 73862 63237, 90590 86040 [V- 1416]

HOME TUTIONS

■ S.S.HOme Tutions LKG - PG SSC / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, + 1, +2), Dip & B.Tech (all Bran). Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 3183]

TUTIONS

■ BE / B.Tech / Polytechnic / B.Sc, M.C.A, MBA, inter, B.Com, CBSE Accounts Tuitions & Computer C, C++, Java, Python Spoken English, Hindi. Ph : 93979 55328 [V-918]

TUTIONS CENTER

■ జనని హోమ్ ట్యూషన్ కన్సల్టెన్సీ 1వ తరగతి నుండి బిటెక్ వరకు ఆఫ్లైన్ మరియు ఆన్లైన్ క్లాసులు అందుబాటులో ఉన్నాయి. ఎంవీపి సెక్టార్-9లో ట్యూషన్ సెంటర్ కలదు. మరియు ట్యూటర్స్ కూడా కావలెను. ఫోన్ : 80745 25281 [V-791818]

ఉచిత అడ్మిషన్లు

■ విశాఖ (ప్రైవేట్) ఐటీఐలో కేవలం స్కాలర్ షిప్ సహకారంతో 2022 - 24 సంవత్సరం గాను 2 సం॥ల, కోర్స్, ఫిట్టర్, ఎలక్ట్రీషన్ ట్రేడ్స్లల్లో జరుగుచున్నవి. స్కాలర్ షిప్ రాని విద్యార్థులకు ఫీజులో రాయితీ ఇవ్వబడును. 3rd phase అడ్మిషన్స్ కొరకు సంప్రదించండి. ప్రిన్సిపాల్ ఫోన్ : 73372 08702 [V-791819]

Real Estate

■ సబ్బవరం మండలంలో క్లియర్ టైటిల్ కలిగి రోడ్డు ఉన్న భూములు అమ్మేకొనేవారు డైరెక్ట్ పార్టీలు సంప్ర : A to Z రియల్ ఎస్టేట్ – 95421 56866 [V- 3185]

FLAT FOR SALE

■ 1500 Sft Flat, North Facing, 1st Flr, Car Parking, Lift etc. 10yrs Old. Nr. Sketing Park, 60 Ft Rd, Muralinagar, No Brokers Plz. Ph : 98851 28080 [V- 1407]

■ Flats For Sale : East & West Facing, MVP Colony, Vishakapatnam A.P. Call: 9059182455 [H-782875]

■ 2 BHK 600 Sft Deluxe Flat For Sale Undar Construction. Near Ushodaya Jn.. Ph : 93924 70886 [V- 791766]

■ 3 BHK, 1940 Sft, new Semi Furnished Flat, Alexa Controlled Lights, A/Cs, Geysers, Modern Cupboards behind Vaishnavi Function hall, Sriharipuram. Ph : 94960 62244, 94913 99698 [V- 5219]

■ Santhipuram Commercial Space 1100 Sft. & 2200 Sft. Madhurawada, Midilapuri Colony, New 2 B/R 1200 Sft. (North). Ph : 98496 66274 [V- 791124]

■ 425 Sq.yds Opp. Ramakrishna School, Near NSTL & 1160 Sft. Flat @ Santhi Nagar, NAD is for sale. Intrested May Contact : 89199 95990 [V- 791206]

■ Flat For Sale : Ready to Occupy, 1460 Sft Individual Block, Free Car Parking, 60 ft GNT Master Plan Road. Opp : Shivajinagar, Sanivada. Cont : 99493 04786, 94402 21200 [V-780458]

■ 3 BHK Flats 1250 Sft North & South Facing with Super Delux Facilities for Sale at P.M.Palem. Ph : 77300 77282, 91336 14883 [V-554]

■ 2440 Sft. 4 B/R, 1st Floor, 2 Car Parking, Vytla Residency, Ramaraju Enclave, Midhilapuri Colony, Madhurawada. Ph : 94416 75554 [V- 5215]

■ 3 BHK 1840 Sft North Facing 1st flooor Sft. Price - 4100/- at Kommadhi, Madhuruwada. Cont : 91773 68331, 81868 08531 [V-552]

■ 3BHK Flat on 3rd Floor, 2030 Sqft E/F along with 2 Car Parkings in Lansum Greens, Madhavdhara, VSP @ 7400/ Sqft + Corpus fund + Parking cost. Ph : 80088 39568 [V- 5208]

■ 900 Sft East, West facing lift, Car parking Masjid Road Back side of SBI ATM, Kailasapuram. Ph : 91215 38353 [V- 5192]

■ 650, 560 Sft 2 BHK East facing two wheeler parking at Board School back side, Allipuram. Ph : 91215 38353 [V- 5175]

■ రెడీ టు ఆక్యూపై న్యూ ఫ్లాట్స్ 2 bhk 1170 & 1050 sft,N/F,S/F, మెయిన్రోడ్ శీలానగర్, అయ్యప్పస్వామిటెంపుల్ Back, Nearby 150 Meters రీజనబుల్ ప్రైస్. 94940 12169 [G-4998]

■ 2BHK 1000Sft., 3BHK 2000 Sft. all amenities. Under Constructions at Anits Engg. College., Tagarapuvalasa. 7306657599, 6305223737 [G-4980]

■ 3BHK Flat For Sale in KSB Pearl, VIMAN NAGAR, Opp: Airport. 150 mtr from highway. it is on 100 road, 1375 sq.ft as per Vasthu. Contact: 8225002922 / 9182625353 [WB-26642]

FOR LEASE

■ ORGANIC Store For Sale Madhurawada, PM Palem. Stock, Furniture, All Billing Software & Printers Website Also. Cont : 99083 28321 [V- 791224]

■ లీజుకు ఇవ్వబడును. 30 ఆవులు, 150 గొర్రెలు మరియు 3000 నాటు కోళ్ల, 4 బోర్లు, 40 ఎకరాలలో షెడ్లు, నివాసానికి ఇల్లు కలదు. ఫోన్ : 63006 87546 [V-1227870]

■ Bumper "Festival Offer" 2022, Ready to Occupy Flats Land Owner Occupation Certificate 1315 SFT 2/ 3 BHK 200/- discount on SFT for the first 5 booking customers. Marikavalasa Madhurawada Landmark: Pollocks International School Toyota Showroom. Contact: 9966121196, 9381203466. [WB-27075]

HOUSE FOR SALE

■ Adivivaram 134 S.Y. 2 BHK N/F House (5 Yrs Old) Woodwork, Modular Kitchen & Car Park, Half KM BRTS Road. Ph : 83094 94629, 98851 80930 [V- 9629]

■ Duplex 4 BHK 4700 Sft. N/F & E/F Entrance, well furnished, 2 Cars Parking, Complete wood work, Modern Kitchen (10yrs. Old) @ Prime Locality, Yendada (Plz Contact Serious Buyers). Ph : 83094 94629, 98851 80930 [V- 9630]

■ House For Sale. 4-BHK independent Duplex house built on East facing plot measuring 140 Sq.Yards in a calm locality near HB Colony. Interested, Please Contact : 9900104494. [WB-28228]

LAND FOR SALE

■ 35 Cents Land @ Thagarapuvalasa Korada Main Road Facing 8 km From Thagarapuvalasa, 4.5 km From NH5 @ Raghu Eng.. College. Ph : 94929 31964 [V- 3184]

■ విశాఖ - నర్సీపట్నం అడ్డురోడ్ జంక్షన్కి 2 కి.మీలో దూరంలో 3.6 Acr & యలమంచిలి NH-16 కి దగ్గరలో పెనుగొల్లు ధర్మవరంలో 2.8 Acr అమ్మకం. సంప్ర : 99490 02311, 91103 63849 [V- 791212]

■ లంకెలపాలెం పెదమురిసివాడ దగ్గర 30 అడుగుల రోడ్డు కలిగిన ఎకర భూమి అమ్మకమునకు కలదు. సంప్ర: 9666482298. [C-790123]

LAND WANTED

■ GVMC పరిధిలో 1 ఎకరా ఆపైన భూమి డ్రైవ్-ఇన్-ఫుడ్ కోర్టు నడుపుటకు లాంగ్ టర్మ్ లీజుకు కావలెను. సంప్రదించండి : 99122 25511. [HA-1292]

PLOT FOR SALE

■ Rusikonda - Bheemili Beach Rd GVMC Limits, Nr. IT SEZ, Ramanaidu Studio, INS kalinga Beach 200, 300, 1200, 1800 & 400 Sq.yds Plots For Sale. Cont : 88229 09999 [V- 2206]

■ పరవాడ నుండి NTPCకి వెళ్లే రోడ్డులో Opp : HP పెట్రోల్ బంకు రోడ్డులో ఆకాస్నగర్ లే అవుట్లో ప్లాట్ నెం.26, E/F, 30' ఫీట్ రోడ్డులో 200 చ॥గ॥ అమ్మకం. ఫోన్ : 98493 35857 [V- 1427]

■ పరవాడ-అచ్యుతాపురం రోడ్ దేశపాత్రునిపాలెంలో ఇళ్ళ నిర్మాణం జరుగుతున్న పరిసరాల్లో ఉడా స్థలం 167గ॥ తూర్పు ఫేసింగ్ & సొంట్యం (6లైన్ హైవే) ఏరియాలో పంచాయితీ స్థలాలు కలవు. 9398932044 [G-5231]

■ VMRDA Plots at Kothavalasa Ready for House Construction Very Near Highway. Bank Loan Availabl. Ph : 70759 36195 [V- 791764]

■ 4500/- లకే N/F, E/F, S/F, W/F. 200, 150 Sqyds, అనకాపల్లి జిల్లా 10 కి.మీ. దూరంలో కరెంట్, ల్యాండ్ కన్వర్షన్ & కాంపౌండ్, గేటెడ్ కమ్యూనిటీతో అమ్మబడును. ఫోన్ : 99668 06809, 85009 27483 [V- 791223]

■ విశాఖలో పరవాడ దగ్గర ఉడా అప్రూవ్డ్ లే అవుట్లో 40ft BT రోడ్డు, డ్రైనేజీ, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్తో చ॥గ॥ రూ.5800/-లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V- 1693]

■ 267 Sq.yds, VMRDA Approved. East Facing, Siva Sakthi Highway Center, Near Gidijala, 19,000/- Sq.yd. Price Negotiable. Ph : 79893 11611 [V-750000]

■ VMRDA Approved LP లలో దొరతోట, భీమిలి, ఆనందపురం, సవరవల్లి, భోగాపురం మరియు అచ్యుతాపురంలలో ప్లాట్లు కలవు. బ్యాంకు లోను. ఫోన్ : 95531 77755 [V-1421]

■ కొత్తవలస ఆదిత్యనగర్ నందు ఈస్ట్ ఫేసింగ్లో గల 222 గజాలు (40x50) VUDA Plot అమ్మకమునకు కలదు. LP No.28/2010. ఫోన్ : 94937 07906 [V-1404]

■ విజయనగరం అయినాడ జం॥ 5వ బెటాలియన్ ఎదురుగా VMRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ 200 చ॥గ॥ ఈస్ట్ ఫేసింగ్ ఇంటి స్థలం అమ్మకానికి కలవు. ఫోన్ : 94625 55999 [V- 2369]

■ GVMC పరిధిలో 6 లక్షలకే 133 గజాల స్థలం, స్టీల్ప్లాంట్కి 7 కి.మీ.లో 150, 200 గజాల 25 బిట్లు గలవు. ఫోన్ : 62810 62644 [V-5214]

■ 1,80,000/- లకే 100 చ॥గ॥ల స్థలం, 30ft రోడ్స్, ల్యాండ్ కన్వర్షన్తో ప్లాట్స్ కలవు. ఫోన్ : 90593 34789 [V- 2263]

■ Desapatrunipalem - Parawada (M) 235.5 Sq.yds, Plot No.26, W/F in Residential Area,100 mts From Main Road. Direct Parties Ph: 9000025770/8247292293 [HA-412]

■ Vizag, 3500 (yds) Highway Facing Plot Suitable for Godown / Industries, Nr.Parvadapalem, Tallapalem Centre, Nr. Anakapalli. Ph: 8919809198. [HA-1480]

భూమి అమ్మకం

■ మాకవరపాలెం నుండి గిడుతూరుకు పోవు R & B రోడ్కు ఆనుకొని మామిడి, అరటితోటతో ఉన్న 6 ఎకరాల సారవంతమైన వ్యవసాయ భూమి అమ్మకంకు కలదు. బోరు, రేకులషెడ్, ఫెన్సింగ్ కలవు. మాకవరపాలెం నుండి 3 కి.మీ మాత్రమే. ఫోన్ : 98537 93999, 99633 26378 [V-791052]

■ కోటవురట్ల నుండి తాళ్ళపాలెం పోవు NH-16 రోడ్లో బయ్యవరం గ్రామం వద్ద NH నుండి 3వ బిట్ West Facing 84x127, 24.5 సెంట్లు వ్యవసాయ భూమి అమ్మకంకు కలదు. ఫోన్ : 94916 93050, 79898 07325 [V-791051]

SITE FOR SALE

■ అగనంపూడి నుండి దువ్వాడ స్టేషన్ రోడ్డుకు పోవు 100 ft రోడ్డులో తలారివానిపాలెం వద్ద విలేజ్ రోడ్కు ఆనుకొని 504 గజాల స్థలం 63x75 North Facing, చుట్టూ ప్రహారీగోడతో అమ్మకంనకు కలదు. ఫోన్: ఫోన్ : 94916 93050, 79898 07325 [V-697650]

■ కె.కోటపాడుకి 3 కి.మీ దూరంలో మరియు దేవరాపల్లికి 2 కి.మీ దూరంలో 100 గజాల స్థలం with land converson తో అతి తక్కువ ధరలకే కలదు. ఫోన్ : 89196 47956, 63046 50830 [V- 791816]

WATER PROOFING

■ P.S. Water Proofing Solutions. slab leakages, Bathroom floor leakages, all building Water proofing solutions. Ph : 98484 79406, 80084 55377 [V- 780457]

■ శుభప్రద వాటర్ ప్రూఫింగ్: స్లాబ్, బాత్రూమ్స్, సైడ్ గోడలు, ట్యాంక్స్, టెర్రస్ లీకేజీలు అత్యాధునిక కెమికల్స్ టెక్నాలజీతో 10 సం. గ్యారెంటీతో చేయబడును. ఫోన్: 9949432476. [H-783131]

WANTED COMMERCIAL SPACE

■ A Leading Private Sector Bank Requires Commercial Premises with 800 to 1000 S.Ft, Carpet area for Lease in Visakhapatnam at Following Locations: Balayya Sastry Layout, Collector Office Junction, Health City (Arilova), Beach Road (Kirlampudi layout), Pendurthi, Sampath Vinayak Temple Road. Sankar Matam Road, Urvasi Junction, Endada. Dondaparthy, Madhavdhara. Simhachalam Temple Road (Petrol Bunk Junction), Maddilapalem, Poorna Market. Contact Numbers: Ravisankar - 95156 00450 Shrinivas Bhosale - 89718 10072 . [C-790102]

Services

■ ఆరాధ్య ఓల్డేజ్ హోమ్ & హోమ్ కేర్ సర్వీసెస్ సంస్థలో వృద్ధులను, బెడ్పేషెంట్లును చూసుకొనుటకు, సంపన్నుల ఇళ్ళల్లో పని చేయుటకు 20-40 ఏళ్ళ యువతీ యువకులను పంపించబడును. ✆ : 78160 90234, 87122 43181 [R-4936]

ASTROLOGY

■ సమస్య చెప్పండి పరిష్కారం తెలుసుకోండి. 11 గంటల్లో 100% సమాధానం. ప్రేమ, పెళ్ళి, వశీకరణ, వ్యాపారం, క్రయకరణ, భార్యాభర్తల సమస్యలు, పిల్లలు పుట్టకపోవడం, శత్రువులు, కోర్టు గొడవలు, బాబా ఖాన్ బెంగాలీ A to Z. ఫీజ్ 151/- రైల్వే న్యూ కాలనీ. ఫోన్ : 95819 88230, 80192 96591. [V-791812]

BUSINESS OFFER

■ కేవలం 4.5 లక్షలకే కొత్తవలసలో 100 గజాల ఫార్మ్ ల్యాండ్ మరియు యాక్టీవ్ బైక్ ఫ్రీగా పొందుతూ, బైక్ ద్వారా నెలకు 5వేలు సెల్ఫ్ డ్రైవ్ రెంటల్ ద్వారా పొందండి. 9492456740 [HA-8347]

■ ద్వారకా ఎంటర్ప్రైస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్: 9310515624, 8800496710. [IA-080]

■ రూ.10 వేలతో ఎన్ఫోర్సు కంపెనీ DSA గా ప్రపంచ ఆరోగ్యమైన ఫుడ్ ప్రొడక్ట్స్ను పార్ట్ టైం ఇంటి నుండి పరిచయం, సేల్ చేస్తూ రోజు ఆదాయం కొరకు స్త్రీ/పు. అవకాశం. మీ యొక్క వివరాలు SMS/వాట్సాప్ చేయండి. ఫోన్: 94949 49387/24. [HA-072]

CATERING SERVICES

■ కనకమహాలక్ష్మి కేటరింగ్ : వివాహాది శుభకార్యములకు, ఇతర ఫంక్షన్లకు క్వాలిటీ ఫుడ్ క్యాటరింగ్ కొరకు సంప్ర : కె.ఎస్. ప్రసాద్, మద్దిలపాలెం, వైజాగ్ : 98463 04680, 92471 29764 [V- 5218]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 76]



HEALTH CARE

■ మద్యపానం మానేయడం ఎలా ? బరువు పెరుగుటకు జాయింట్పెయిన్స్, షుగర్, ఆస్తమాకు. విశాఖపట్నం : హోటల్ దాక్షాయణి, చావుల మదుం జంక్షన్ రైల్వేస్టేషన్ రోడ్, ప్రతినెల 5, 19 తేదీల్లో మందులు. [V- 2121]

OLD AGE HOME

■ శాంతి హెల్త్ కేర్, వృద్ధులకు మీ ఇంటివద్దకే వచ్చి సేవలు అందిస్తాము, పనిచేయుటకు మనుషులు పంపిస్తాము. సంప్రదించవల్సిన ఫోన్ : 97055 90011 [V- 778048]

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 791804]

■ వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరఫి మరియు మీ ఇంటివద్దకే సేవలు. మురళీనగర్. సెల్: 96404 28395 [V- 791803]

■ విశాఖ లైఫ్ కేర్ సీతమ్మధార డాక్టర్స్ కోలనీలో వృద్ధులకు, మంచాన వున్నవారికి ఆధునిక వసతులతో పాటు భోజన, డాక్టర్స్, నర్స్, ఆయా సదుపాయం. మీ ఇంటి వద్దకే మా సేవలు. ఫోన్: 98482 99968, 98487 99968 [V-11215]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1424]

SECOND SALE

■ Established Organic Grocery Store for sale due to work Travel. 8309099255. [HA-4508]

T.V. REPAIR

■ SVS TV రిపేర్స్ : 83677 16961 LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex, 5 సం॥ వారంటీ కలదు. [V-791220]

■ 93901 94160 SK ఎలక్ట్రానిక్స్ Enggచే. మీ ఇంటి వద్దనే TV, LCD, LED, A/C, ఫ్రిజ్, వాషింగ్ మిషన్స్, మైక్రోఓవెన్, అన్ని కంపెనీలు రిపేరు చేయబడును. 5 సం॥లు వారంటీ. [V-5211]

Wanted

■ Wanted Experienced Staff to work in Medical Shop & DTP Operator English and Telugu Typing at Gajuwaka. Ph : 75692 85029 [V-5128]

■ Club 10 Chicken రెస్టారెంట్లో వర్క్ చేయుటకు చెఫ్ & హెల్పర్స్ కావలెను. అడ్రస్ : పెందుర్తి పోలీస్స్టేషన్ డౌన్, పెందుర్తి, విశాఖపట్నం. సంప్ర : 99851 12266 [V-791226]

■ వృద్ధులను, బెడ్ పేషెంట్లను పక్షవాతం ఉన్నవారిని వారి ఇంటివద్దనే ఉంటూ చూసుకొనుటకు ఆడ మరియు మగ ఆయాలు, కేర్టేకర్స్, నర్సులు విజయవాడ కావలెను. జీతం 12K - 25K ✆ 91608 35559, 78158 35561 [B-363]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి పార్ట్/ఫుల్ టైమ్గా వర్క్ చేస్తూ 10,000– 15,000 వరకు సంపాదించే అవకాశం. ఫ్రీ బుక్లెట్ కొరకు. 8309974722 [G-784331]

■ Required Female Computer Operator Cum Telecaller -3 No's For IFB Akkayyapalem, Fixed Salary + Incentives. Ph : 99087 37571 [V-791225]

■ విశాఖ పోర్టు ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీ, జీతం : 18,000/–. ఫోన్ : 99896 17278 [V-9634]

■ ఫీమేల్ కంప్యూటర్ ఆపరేటర్, సైట్ ఇన్చార్జ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ఫ్రంట్ ఆఫీస్ పర్సన్ కావలెను. ఫోన్ : 83099 98454 [V-791765]

■ వైజాగ్లో You Broadband Powered by Vodafone సంస్థలో పనిచేయుటకు Experienced Sales Executives కావలెను. మంచి జీతం & కమీషన్ ఇవ్వబడును. ఫోన్ : 99590 98566, 93934 93933 [V-9633]

■ సీతమ్మధారలో గల మెడికల్ షాప్లో పనిచేయుటకు 3సం॥లు మెడికల్ రిటైల్లో అనుభవం గల సేల్స్ బోయ్స్ / సేల్స్ గర్ల్స్ కావలెను. ఫోన్ : 98665 39693 [V-11251]

■ పూర్ణమార్కెట్ రైస్స్టోర్లో వర్క్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (Tally) లో అనుభవం ఉన్నవారు అర్జెంటుగా కావలెను. ఫోన్ : 77024 45930 [V-791821]

■ విశాఖపట్నం నందు లాడ్జిలో పనిచేయుటకు రిసెప్షనిస్టు (M) రూమ్బాయ్ (M) / హౌస్ కీపింగ్ (F) కావలెను. ఫోన్ : 92462 34599 [V-1161]

■ Immediate Hire For Maths & Pre-Primary Teacher (F) Required in Gajuwaka Having Fluency in English is a Must. Ph : 70934 88276 [V-791820]

■ బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు డిగ్రీ/ B.Tech / MBA చదివిన 25సం॥ లోపు ఫీమేల్స్ కావలెను. జీతం : 15వేలు + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. ఫోన్ : 93855 55588, 81795 28993 [V-791768]

■ సూపర్వైజర్లు, సెక్యూరిటీ గార్డులు, పెట్రోల్ బంకు బాయ్స్, హౌస్ కీపింగ్ వర్కర్స్, టెలికాలర్స్, రిసెప్షనిస్టు కావలెను. RSR కన్సల్టెన్సీఫోన్ : 77029 59468 [V-295]

■ ఆఫీస్ బాయ్స్, హెల్పర్స్, సెక్యూరిటీ గార్డ్స్, సూపర్వైజర్స్, క్లీనింగ్, వంట పని వారు కావలెను. RSR కన్సల్టెన్సీ 3rd ఫ్లోర్, విమల్ షోరూమ్ పైన జగదాంబ సెంటర్, వైజాగ్. వాట్సాప్ : 77029 59468 [V-286]

■ బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు 10th to డిగ్రీ వరకు చదివిన యువకులు కావలెను. వయస్సు : 25సం॥లోపు, జీతం : 20K to 30K. ఫోన్ : 95155 93923, 81795 28993 [V- 791767]

■ కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన లేడీ టెలీ కాలర్స్ కావలెను. అక్కయ్యపాలెం. జాబ్ టైమింగ్స్ : 8am to 8pm. Cont : 90003 98444 [V-1426]

■ Recruitment : Faculty, Telecallers Qlf : MSc Agriculture, Any Degree, Location: Visakhapatnam, Vijayawada. Ph : 96034 95128 [V- 1417]

■ Wanted F/P Time Employees (Gents) For a Tea Franchise Store (Nr. Jagadamba) Visakhapatnam. Sal : 10k Negotialbe (Full Time) + Accommodation. Part Time 4 to 6 hours, Daily, (Sal : 5k to 7k). Ph : 87123 64133, 98855 41820 [V- 791808]

■ భారత్ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్లో పనిచేయుటకు డిగ్రీ చదివిన ఫిమేల్స్ టెలికాలర్స్ / కంప్యూటర్ ఆపరేటర్స్గా పనిచేయుటకు కావలెను. వయస్సు : 28సం॥లోపు, జీతం : 15వేలు. ఫోన్ : 99661 82900, 81795 28993 [V- 781762]

■ వైజాగ్ వృద్ధుల ఆశ్రమంలో పనిచేయుటకు ఆయాలు, నర్సులు కావలెను. భోజనం + వసతి ఉచితం. జీతం : 10,000/– ఫోన్ : 96404 28395, 99598 04466 [V- 791145]

■ ప్రముఖ కార్పొరేట్ సంస్థయందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. హౌస్వైఫ్స్, రిటైర్డ్, VRS, టీచర్స్ ఫుల్ / పార్ట్ టైం. (ఆడవారు మాత్రమే) సంప్రదించండి : పి.శ్రీదేవి. ఫోన్ : 94925 75803 [V- 1149]

■ OLA, UBER లలో అనుభవం కలిగిన కార్ డ్రైవర్లు కావలెను. పెదవాల్తేరుకి దగ్గరగా ఉన్న వారికి ప్రాధాన్యత Cont : కమాండర్ RRK మూర్తిగారు. ఫోన్ : 99081 31420 [V- 3052]

■ Ex. Servicemen వైజాగ్ సిటీలో పనిచేయుటకు అరెంటుగా కావలెను. మంచి జీతం కలదు. ఫోన్ : 96768 15772, 86860 31666 [V-9626]

■ విశాఖపట్నం సిటీలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ : 8 గం॥, జీతం : 13,000/–, PF, ESI కలదు. ఫోన్ : 99768 15772, 72078 98535 [V- 9625]

■ ఆర్గానిక్ ప్రొడెక్ట్స్ (హెల్త్, పర్సనల్, అగ్రికల్చరల్), ఆయుర్వేదిక్ మస్కిటో ప్రొడెక్ట్స్ సేల్స్ కొరకు డిస్ట్రిబ్యూటర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. సీతంపేట, వైజాగ్. ఫోన్: 70953 13906 [V-2113]

■ ప్రకాశం జిల్లా కనిగిరిలోని ఒక ప్రముఖ స్కూలు నందు పనిచేయుటకు ఇంగ్లీష్, మాథ్స్ టీచర్స్, పి.ఇ.టి, వంటమనుషులు మరియు వాచ్మెన్ కావలెను. వివరాలకు ✆ 96407 78888, 99510 56560 [OA-516]

■ District wise Marketing Managers Male & Female, Good Salary + Percentage. Contact: 9059481146, 9059681146 [G-598]

■ ** ₹ 2000/- GST లైసెన్స్తో ఫైనాన్స్/ కిరాణా/ రియల్ ఎస్టేట్ కాల్ సెంటర్ జాబ్ ★ రోజు ఆదాయం ★ M/F 18 to 72, Govt. ఎంప్లాయీస్కు ఫైనాన్స్/హౌసింగ్ లోన్స్ సంప్ర: మ్యారేజ్ బ్యూరో ప్రసాద్, ✆ : 73823 72672 ** [R-767]

■ విరూపాక్ష హస్తకళలు షాపులో పనిచేయుటకు ఆడ, మగ హెల్పర్స్ కావలెను. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రక్కన, హోటల్ దసపల్లా కాంప్లెక్స్, జగదాంబ సెంటర్, విశాఖపట్నం ✆ 94409 90985 [B-370]

■ విజయవాడలో ప్రముఖ A/c & కూలర్స్ రెంటల్ కంపెనీకి హెల్పర్స్, దోస్త్ డ్రైవర్లు, A/c టెక్నీషియన్స్ (28 సం॥లోపు) కావలెను. 18,000/– + రూమ్ + భోజనం + ఫ్రీ ట్రైనింగ్. ✆ 90300 44622. [B-1142254]

■ ప్రముఖ ISO Certified కం.లో పనిచేయుటకు అనుభవంగల సూపర్వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, హెల్పర్స్, HR మేనేజర్స్ కావలెను. జీతం: 20K-30K, కన్సల్టెన్సీ కాదు. 9989806121 [HA-8709]

■ Required Store Dispatch, Packing & Production Supervisors -10 Nos, Qly : Any Degree, Exp: 0 to 5 years * Mechanical Fitters & Electrician-6 Nos, Qul : ITI/ Diploma, Exp. 0 to 5 years * Production Incharge : 2 Nos. Qlf : B.Tech / M.Sc., Chemistry. Exp. 0 to 5 years * Tally Operators-2 Nos. Qly : B.Com Computers. Exp. 2 to 5 years✆ 87902 82126, 98660 13730, hrunit@coromandelpaints.in [B-968]

■ Snacky Squirrels fmcg Brand requires sales executives (retail store sales, distribution handling, client relationships) Young and dynamic. Retail sales experience 1-2 years. Website: snackys quirrels.com Email and contact details: Hello@ snacky squirrels.com; 7386204520 [S-1227351]

■ Software Backdoor & బ్యాంకుల నందు కాంట్రాక్టు పద్ధతిలో వర్క్ చేయడానికి ఫీమేల్ స్టాఫ్ అ.కా.ను. forward డీటెయిల్స్ వాట్సాప్ 7396068910 [HA-27321]

■ అంజన్న హోమ్కేర్లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp.స్త్రీ/పు/నర్సులు కావలెను.జీతం: 18000 /- నుండి 20000/-వరకు ఇవ్వబడును. కూకట్పల్లిలో, Hyd. Ph: 9966568882, 9963489661. [HA-443]

■ త్రివేణి హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్ ను చూసుకోవడానికి వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:18K ఏజెంట్ కమీషన్ 3K. Ph: 9848571888, 7569955551 [H-783628]

■ Paramount Med Ag VSP Require M/F Candidate for Billing, packing and Deliveries. Call: 8333905214. [HA-4276]

■ షిర్డీ సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్లో పని చేయుటకు లేడీ వార్డెన్స్, నర్సులు, ఆయాలు, వార్డ్ బాయ్స్ భార్యాభర్తలు కావలెను. ఫోన్: 9391036931 / 9246585901. [HA-8326]

■ పనిచేయడానికి దక్షిణ భారత షావర్మ, తందూరి కుక్లు మరియు సహాయకులు కావలెను. చండీగఢ్. ఫోన్: 8465855246. [H-783194]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్/ ఫుల్ టైమ్ వర్క్ చేయుటకు యువతి, యువకులు కావలెను. జీతం: 13-18 వేలు, సంప్ర: ఫోన్: 9032238920 / 9631767312. [HA-448]

■ Courier & Cargo Company required Staff including Drivers with Courier exp. @Vizag Regional Office. Contact :7799171701. [HA-87611]



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆందోళన వద్దు.. సమస్యలు పరిష్కరిస్తా

ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ రూరల్: అ
విద్యార
లోని డిగ్రీ కాలేజీని ఎమ్మెల్యే పాల్గుణ, నాయకుల
ర్శి
డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీంతో సమస్య పరిష్కారానికి మార్గం సుగమమైందని, ప్రభుత్వం కూడా స్పందించిందన్నారు. ఈ మేరకు ఈనెల 5 నుంచి కాలేజీలో డిప్యూటేషన్పై అధ్యాపకుల నియామకంపై ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చినట్టు తెలిపారు. కాలేజీ వసతి గృహంలో ఎమ్మెల్యే నిధులు రూ.12లక్షలతో తాగునీరు, మరుగుదొడ్లు, ప్రహరీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాడు–నేడు ద్వారా అన్ని వసతులు కల్పిస్తామని చెప్పారు. సమస్యల పరిష్కారంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి, డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర, ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపాల్ భరత్కుమార్ నాయక్, హాస్టల్ వెల్ఫేర్ అధికారి విజయ, పీఏసీఎస్ పర్సన్ ఇన్చార్జి శ్రీను, హుకుంపేట జెడ్పీటీసీ మత్స్యలింగం, నాయకులు రఘునాథ్, యాసిన్, బాలరాజు, వర్తక సంఘం నాయకుడు రాజు తదితరులున్నారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు



గూడెంకొత్తవీధి : మావోయిస్టులకు వ్యతిరేకంగా గిరిజన యువత భవిత పేరిట శనివారం మండలంలోని పలు ప్రాంతాల్లో పోస్టర్లు వెలిశాయి. అద్దెర వీధి, తీములబంద, దేరాల ప్రాంతాల్లో అతికించారు. వీటిలో మావోయిస్టుల ఎదురుకాల్పుల్లో మృతి చెందిన గిరిజనుల ఫోటోలు, అలాగే పోలీసులు గిరిజన యువతకు ఉద్యోగాలు కల్పించిన ఫోటోలను ముద్రించారు. మావోయిస్టుల బూటకపు మాటలు విని జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని పోస్టర్లలో ముద్రించారు.

సేవతోనే ఆత్మ సంతృప్తి



భోజన ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న సిబ్బంది

మారేడుమిల్లి: పేదలకు సేవతో ఆత్మసంతృప్తి కలుగుతుందని సీఆర్పీఎఫ్ 42బీఎన్ బెటాలియన్ డీఎస్పీ గీతమ్మ అన్నారు. స్థానిక పోలీసుస్టేషన్ వద్ద సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం పేదలకు భోజనం ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ గీతమ్మ మాట్లాడుతూ సీఆర్పీఎఫ్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రతివారం పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు.

విద్యుత్ షార్ట్సర్క్యూట్తో సామగ్రి దగ్ధం



దగ్ధమైన ఫ్రిజ్, ఇతర వస్తువులు

అరకులోయ రూరల్: మండలంలోని పలు ప్రాంతాల్లో శనివారం కురిసిన భారీ వర్షానికి పిడుగుపడి పలు ప్రాంతాల్లో విద్యుత్ షార్ట్సర్క్యూట్ జరిగింది. పాతపోస్టాఫీసు ప్రాంతంలో నివాసముంటున్న చిరంజీవి ఇంట్లో షార్ట్ సర్క్యూట్తో ఫ్రిజ్, టీవీ ఇతర సామగ్రి దగ్ధమైంది. బాధితుడు తహసీల్దార్కు సమాచారం అందించి, తనకు పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

కేసుల్లో పట్టుబడిన వాహనాలకు 7న వేలం

నర్సీపట్నం: సారా కేసుల్లో పట్టుబడిన వాహనాలను 7న వేలం వేస్తున్నామని ఎస్ఈబీ స్టేషన్ సీఐ జి.శ్రీనివాసరావు తెలిపారు. 2011 నుంచి 2012 మధ్య కాలంలో సారా కేసుల్లో పట్టుబడిన 19 వాహనాలను ఎస్ఈబీ అనకాపల్లి సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు వేలం వేస్తున్నామన్నారు. ఒక కారు, 18 ద్విచక్ర వాహనాలు ఉన్నాయన్నారు.

క్లుప్తంగా

రాయపల్లిలో రేపు 'గడప గడపకు'

అడ్డతీగల: మండలంలోని రాయపల్లి గ్రామ సచివాలయం పరిధిలో సోమవారం మధ్యాహ్నం 3గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మద్దాల వీర్రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొని గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొనాలని ఆయన కోరారు.

బాధిత కుటుంబానికి నిత్యావసరాల పంపిణీ



నిత్యావసరాలు అందజేస్తున్న సర్పంచ్ పార్వతి, ఆర్ఐ జిలానీ

గంగవరం: భయ్యనపల్లిలో శుక్రవారం అర్ధరాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో పాడుగు సోమాలమ్మకు చెందిన పూరిల్లు దగ్ధమైంది. బాధిత కుటుంబాన్ని తహసీల్దార్ శ్రీమన్నారాయణ, ఆర్ఐ జిలానీ, సర్పంచ్ పార్వతి, వీఆర్వో రవి శనివారం పరామర్శించారు. ప్రమాదంలో సుమారు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరినట్టు అధికారులు చెప్పారు. ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి తక్షణ సాయంగా 25 కిలోల బియ్యం, నిత్యావసర సరకులను అందజేశారు.

ఆత్మీయ సన్మానం



లక్ష్మణరావును సన్మానిస్తున్న సిబ్బంది

గంగవరం : మండల సర్వేయర్‌గా పనిచేస్తున్న ఎం.లక్ష్మణరావుకు డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే (డిఐఎస్)గా పదోన్నతి పొంది పాడేరుకు బదిలీపై వెళ్తున్నారు. ఈ సందర్భంగా ఆయనను సిబ్బంది శనివారం ఘనంగా సన్మానించారు. ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. లక్ష్మణరావుకు సహచర సిబ్బంది, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

నాడు-నేడు పనుల పరిశీలన



ఎల్లవరం పాఠశాలలో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న ఎంఈవో మల్లేశ్వరరావు

అడ్డతీగల: ఎల్లవరం మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలలను ఎంఈవో వై.మల్లేశ్వరరావు శనివారం సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో నాడు-నేడు ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించాలని హెచ్ఎంలు, ఉపాధ్యాయులకు సూచించారు. నాడు-నేడు పనుల ప్రగతిపై ఎప్పటికప్పుడు తమకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. మెరుగైన విద్య, ఉత్తమ ఫలితాలపై దృష్టి సారించాలన్నారు. జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కుమారి తదితరులున్నారు.

అనారోగ్యంతో పాస్టర్ మృతి



మోజెష్ (ఫైల్)

అనంతగిరి: పెదబిడ్డ పంచాయతీ మేడపర్తి గ్రామానికి చెందిన పాస్టర్ సోవేరి గౌరన్న (మోజెష్) (38)అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించి, శనివారం ఉదయం మృతి చెందినట్టు కుటుంబసభ్యులు తెలిపారు. ఆయన మృతికి ఏజీ డబ్ల్యుఎస్ పాస్టర్లు కుమార్, పీటర్, డేవిడ్, దయానిధి, సీలయ్య, జోసప్, కృష్ణారావు తదితరులు సంతాపం తెలిపారు.

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

గంగవరం : టీచర్స్ డే పురస్కరించుకొని స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఆర్.వి.వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శనివారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా షెటిల్, కబడ్డీ, వాలీబాల్ తదితర పోటీలు జరిగాయి. ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

జోరుగా సాగు

- వ్యవసాయ పనుల్లో గిరిజన రైతులు నిమగ్నం
- పెరుగుతున్న సాగు విస్తీర్ణం



బొండాపల్లిలో చోడి పంటలో కలుపు మొక్కలు తొలగిస్తున్న గిరిజన రైతులు

పెదబయలు: మన్యంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో వ్యవసాయ పనుల్లో గిరిజన రైతులు నిమగ్నమయ్యారు. మెట్ట పంటలకు ఈ వర్షాలు ఎంతగానో మేలు చేసిందనే చెప్పాలి. గత ఏడాది కంటే ఈ ఏడాది అన్ని పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. మండలంలో అత్యధికంగా రాగులు, సామలు, మెట్టు వరి, వేరుశనగ, పసుపు, కూరగాయలు ఇతర పంటలకు వర్షాధారంపై ఆధారపడి గిరిజన రైతులు ఏటా సాగు చేస్తున్నారు. అయితే ఈ ఏడాది వాతావరణం అనుకూలించి, సకాలంలో వర్షాలు కురుస్తుండడంతో మెట్ట పంటలకు అనుకూలంగా ఉందని గిరిజన రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు రైతు భరోసా జమకావడంతో రైతులు సాగు పనులకు ముందుకొచ్చారు. పెట్టుబడితో పంటల సాగుకు సన్నద్ధమవుతున్నారు. పంటల్లో పిచ్చి మొక్కలు(కలుపు) తొలగింపు పనుల్లో నిమ్నమయ్యారు. ఎండ కాస్తే కలుపు తొలగింపునకు ఇబ్బందిగా ఉండడంతో వర్షాలు కురుస్తున్నా రైతులు పిచ్చిమొక్కలు తొలగిస్తున్నారు. అలాగే వరి పొలాల్లో కూడా కలుపు తొలగిస్తున్నారు. దీంతో పంట బాగా పెరిగి దిగుబడి వస్తుందని రైతులు చెబుతున్నారు. అయితే గతంలో మెట్ట పంటలు ఎక్కువగా వేసే వారు కాదు. ఇప్పుడు ప్రతి రైతులకు ప్రభుత్వం రైతు భరోసా కింద పెట్టుబడి నిధి అందిస్తుండడంతో ఎక్కువగా సాగు చేస్తున్నారు. మండలంలో 2021 ఖరీఫ్‌లో అన్ని పంటలు కలుపుకుని 5,727 హెక్టార్ల సాగు కాగా, ఈ ఏడాది 6,721 హెక్టార్ల సాగు విస్తీర్ణం పెరిగినట్టు అధికారులు చెబుతున్నారు.

వాతావరణం అనుకూలం



ఈ ఏడాది వాతావరణం అనుకూలించడంతో వ్యవసాయ పనులు జోరందుకున్నాయి. సాగునీటికి ఇబ్బందులు లేవు. కొన్ని ప్రాంతాల్లో కలుపు మొక్కలు తొలగింపు జరుగుతుండగా, మరికొన్ని చోట్ల కూరగాయలు, ఆకుకూరలతో పాటు వరి, రాగులు, సామలు పంటలు సాగు పనులు జోరందుకున్నాయి. పసుపు పంటకు రెండు నుంచి మూడుసార్లు కలుపు తొలగించాల్సి ఉంటుంది. – పి.గంగాధరం, రైతు, కాగువలస గ్రామం

కలుపు తొలగిస్తే మంచి దిగుబడి



కలుపు మొక్కలు ఉంటే పంట పాడవడంతో పాటు దిగుబడి తగ్గుతుంది. పంట వేసిన 45 రోజుల తరువాత నుంచి కలుపు మొక్కలు పూర్తిగా తొలగిస్తారు. కలుపు తొలగించిన తరువాత పంటకు సమృద్ధిగా పోషకాలు అందడంతో మంచి దిగుబడి వస్తుంది. ప్రస్తుతం కలుపు మొక్కల తొలగింపు పనులు జరుగుతున్నాయి. గతేడాది కంటే ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగింది. – ఎ.శ్రీనివాస్, ఏవో, పెదబయలు

మండలంలో పంటల సాగు వివరాలు

పంట	గతేడాది ఖరీఫ్(హెక్టార్లు)	2022లో
వరి	3881	4401
రాగులు	920	1072
వేరుశనగ	61	260
సామలు	10	12
కంది	12	15
అల్లం	21	41
పసుపు	815	910
కూరగాయలు	7	10
	5727	6721

గిరిజన రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం



అడుగులపుట్టులో రైతులకు పండ్ల మొక్కలు, రాజ్‌మా విత్తనాలు పంపిణీ చేస్తున్న అరకు ఎమ్మెల్యే పాల్గుణ

- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

పెదబయలు: గిరిజన రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద ఎత్తున పండ్ల, కొబ్బరి తదితర మొక్కలను పంపిణీ చేస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని అడుగులపుట్టులో ఎమ్మెల్యే పాల్గుణ శనివారం పర్యటించారు. రైతులకు పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అడుగులపుట్టు, లక్ష్మీపేట, వనభంగి, పర్రెడ, బొండాపల్లి, కుంతుర్ల పంచాయతీ పరిధిలో 81 మంది రైతులకు 6020 పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ రైతులు మొక్కలను పరిరక్షించుకోవాలని, పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహక నిధులు అందిస్తోందన్నారు. పోడు భూముల్లో పండ్ల తోటలు, కాఫీ తదితర పంటలు సాగు చేయాలని సూచించారు. సబ్సిడీపై రాజ్‌మా విత్తనాలు పంపిణీ చేస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంటల సాగుపై సచివాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది పరిశీలిస్తారని చెప్పారు. రైతులు పండించిన పంటలను ఆర్‌బీకేల్లో కొనుగోలు చేస్తామన్నారు. డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ రమేష్ రామన్, రాష్ట్ర అగ్రో డైరెక్టర్ వి.సన్యాసి, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఏవో శ్రీనివాష్, ఏపీవో మూర్తి, ఎస్ఐ మనోజ్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యుడు బొంజుబాబు, ఎంపీటీసీ ఆనందరావు, సర్పంచులు మత్స్యరాజు, అశోక్‌కుమార్, రవిశంకర్, నాయకులు సూరయ్య, సింహాచలం, కనకరాజు పాల్గొన్నారు.

గూడెం కొత్తవీధి : దేవరాపల్లిలో ఎంపీపీ బోయిన కుమారి శనివారం పర్యటించారు. అర్హులైన రైతులకు రాయితీపై రాజ్‌మా విత్తనాలను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ రైతులకు అండగా ప్రభుత్వం నిలుస్తోందని, రాయితీపై అందిస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ బుజ్జిబాబు, ఎంపీటీసీ కృష్ణమూర్తి, ఎస్ఐ అప్పలసూరి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు మత్స్యరాజు, నూకరాజు, వెంకటరావు పాల్గొన్నారు.

సీలేరు: గుమ్మిరేవుల పంచాయతీకి చెందిన మాదిగమల్లు, నేలజర్త, పురుగులగొంది, చింతగుప్ప, కొత్తూరు కోట, కిలోగుడ గ్రామాల్లో జి.కె.వీధి సీఐ అశోక్‌కుమార్, సీలేరు ఎస్ఐ రామకృష్ణ, మండల వ్యవసాయ అధికారి మధుసుదన్ పర్యటించారు. ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న రాజ్‌మా విత్తనాలను పంపిణీ చేశారు. సీఐ మాట్లాడుతూ గంజాయి సాగుకు దూరంగా ఉండాలని, గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ముంచంగిపుట్టు: డోడిపుట్టు పంచాయతీ గోత్తుర మండ, రాంపుట్టు గ్రామాల్లో గంజాయి మొక్కలు ధ్వంసం చేసినట్టు ఎస్ఐ రవీంద్ర చెప్పారు. రైతులకు కొబ్బరి మొక్కలు పంపిణీ చేశారు.

గూడెంకొత్తవీధి : వంచుల పంచాయతీ సామగెడ్డలో ఎస్ఐ అప్పలసూరి ఆధ్వర్యంలో ఆపరేషన్ పరివర్తన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. గిరిజన రైతులకు పండ్ల మొక్కలు పంపిణీ చేశారు.



రాజ్‌మా విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కుమారి



రైతులకు పంపిణీ చేస్తున్న సీఐ అశోక్‌కుమార్, ఎస్ఐ రామకృష్ణ



కొబ్బరి మొక్కలు పంపిణీ చేస్తున్న ఎస్ఐ రవీంద్ర



పండ్ల మొక్కలు పంపిణీ చేస్తున్న ఎస్ఐ అప్పలసూరి

ప్రజలకు మెరుగైన సేవలందించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ ఆనందరావు

వై.రామవరం: దారగడ్డ గ్రామ సచివాలయాన్ని ఎంపీపీ కడబాల ఆనందరావు శనివారం సందర్శించారు. సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. కుల, ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాలను త్వరితగతిన మంజూరు చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలపై ఆరా తీశారు. తక్షణమే పరిష్కరించాలని సూచించారు. వైస్ ఎంపీపీ ముర్ల జోగిరెడ్డి, సర్పంచ్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఈ-కేవైసీపై అవగాహన



మాట్లాడుతున్న ఏఓ రమేష్‌నాయుడు

రాజవొమ్మంగి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం పొందేందుకు ఈ-కేవైసీ తప్పనిసరి అని ఏవో పి.రమేష్‌నాయుడు చెప్పారు. గ్రామ వలంటీర్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్లతో ఆయన శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు ఈ-కేవైసీపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ-కేవైసీ నమోదుకు సమీపంలోని గ్రామ సచివాలయం, మీ-సేవ కేంద్రాల్లో సంప్రదించవచ్చన్నారు. రైతులు తమ ఆధార్, ఫోన్ నంబర్లను గ్రామ వలంటీర్లకు గాని వ్యవసాయ అసిస్టెంట్లకు గాని అందజేయాలని సూచించారు.

దిశ యాప్‌పై అవగాహన

అనంతగిరి: దిశతో మహిళలకు భద్రత అని, ఏపీ స్టేట్ ఏజెన్సీ కమిటీ అధ్యక్షురాలు కృష్ణకుమారి అన్నారు. మండల కేంద్రంలోని బాలికల-2 పాఠశాలలో విద్యార్థినులకు దిశ యాప్, మహిళ భద్రత, హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళల రక్షణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. హెచ్ఎం మంగ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

మారేడుమిల్లి: సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక సత్యసాయి మందిరం వద్ద వేమగిరి పరమాహంస యోగానంద నేత్రాలయం ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టుసభ్యులు శనివారం ప్రకటనలో తెలిపారు. శిబిరంలో పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయనున్నట్టు పేర్కొన్నారు. కంటిలో శుక్లాలు ఉన్నవారికి క్యాటరాక్ట్ ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. ఆపరేషన్ చేయించుకోనే వారు ఆధార్, రేషన్ కార్డు, దుస్తులు తమ వెంట తీసుకురావాలని తెలిపారు. వైద్య శిబిరంలో సాధారణ జబ్బులు, చర్మ వ్యాధులకు కూడా వైద్య పరీక్షలు చేయనున్నట్టు తెలిపారు.

రేపు సర్వసభ్య సమావేశం

మారేడుమిల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ఎన్.వివేక్ శనివారం తెలిపారు. ఎంపీపీ సార్ల లలిత కుమారి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

ముంచంగిపుట్టు: జోలాపుట్టు రహదారిలో ఎస్ఐ రవీంద్ర ఆధ్వర్యంలో శనివారం వాహన తనిఖీలు చేపట్టారు. డ్రైవర్లు లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనచోదకుల వద్ద వాహన రికార్డులు, లైసెన్స్‌లు విధిగా ఉండాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు డ్రైవింగ్ చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

ఏపీఎంగా ఆదినారాయణ



రాజవొమ్మంగి: వైఎస్సార్ క్రాంతి పథం మండల ఏపీఎంగా జె.ఆదినారాయణను నియమించినట్టు ఏపీడీ శ్రీనివాస్ తెలిపారు. ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరిస్తారు. ఇక్కడ ఏపీఎంగా పనిచేసిన జేమ్స్ రంపచోడవరం హెడ్ ఆఫీస్‌కు బదిలీ అయ్యారు.

రోడ్డు ప్రమాదంపై పరిశీలన

రాజవొమ్మంగి: నెల్లిమెట్ల మలుపువద్ద ఆగస్టు 22న అటవీశాఖకు చెందిన జీపు ఢీకొట్టడంతో స్కూటర్‌పై వెళ్తున్న ఓ యువకుడు మృతి చెందిన విషయం తెలిసింది. ఈ మేరకు ప్రమాదానికి కారణమైన జీపు కండీషన్‌ను చింతూరు మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శనివారం పరిశీలించినట్టు ఎస్ఐ నరేంద్రప్రసాద్ చెప్పారు.

ఎస్ఐగా దుర్గాప్రసాద్



వీఆర్ పురం: వీఆర్ పురం ఎస్ఐగా టి.దుర్గాప్రసాద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన సీహెచ్.గోపాలకృష్ణ బదిలీపై కాకినాడ వెళ్లారు. ఎస్ఐ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సిబ్బంది సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

భారీ అన్నసమారాధన

సాక్షి,పాడేరు : పాడేరులో పలు ప్రాంతాల్లో శనివారం భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీనివాస లాడ్జీ వద్ద ఏర్పాటుచేసిన అన్న సమారాధనకు భక్తులు తరలి వచ్చి ప్రసాదాన్ని స్వీకరించారు.

ఏజెన్సీ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



గ్రామస్తులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

- పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

చింతపల్లిరూరల్: ఏజెన్సీ అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని లింగాలగుడి, బందబయిలు, చెరుకుంపాకలు గ్రామాల్లో శనివారం గడప గడపకు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో 247 గడపలను ఆమె సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. సక్రమంగా, సకాలంలో పథకాలన్నీ అందుతున్నాయని లబ్ధిదారులు ఎమ్మెల్యే వద్ద ఆనందం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇస్తామని గ్రామస్తులంతా ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే పాలన అందుతోందన్నారు. గ్రామ సచివాలయ సేవలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకపోతే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, ఎంపీడీవో లాలం సీతయ్య, సర్పంచ్‌లు సునిల్, పుష్పలత, ఈవోపీఆర్డీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి



కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎస్టీ కమిషన్ సభ్యురాలు లిల్లీ

హుకుంపేట: శోభకోట పంచాయతీ ఈడెలగొంది గ్రామంలో ఎస్టీ కమిషన్ సభ్యురాలు జంపరంగి లిల్లీ శనివారం పర్యటించారు. గ్రామంలో సమస్యలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. అనంతరం స్థానిక పాఠశాలను సందర్శించారు. మెరుగైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

గ్రామంలో పాఠశాల భవనం లేక ఇబ్బంది పడుతున్నామని, 12 ఏళ్ల క్రితం మంజూరైన భవనం అసంపూర్తిగా ఉందని స్థానికులు సమస్యను ఆమెకు విన్నవించారు. దీనిపై ఆమె స్పందించి, సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పాడేరులోని కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈడెలగొందితో పాటు మెరకచింత, పంతలచింత గ్రామాల్లో పాఠశాల భవనాలను నిర్మించాలని కోరారు. ఆమెతో పాటు వైఎస్సార్‌సీపీ అరుకు పార్లమెంట్ విద్యార్థి విభాగ అధ్యక్షుడు సురేష్‌కుమార్ తదితరులున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం

హుకుంపేట: మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులతో జెడ్పీటీసీ రేగం మత్స్యలింగం శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ మరింత బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పర్యటించి, సమస్యలను గుర్తించాలన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరేలా చూడాలన్నారు. ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు ఎం.విశ్వేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కొండబాబు, గౌరవాధ్యక్షుడు చిన సత్యం, పార్టీ యువజన విభాగ జిల్లా ప్రధాన కార్యదర్శి నైని సత్తిబాబు, సర్పంచ్‌లు సాంబ, చిట్టిబాబు, నాయకుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

జి.మాడుగుల: మండలంలో జి.మాడుగుల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న మినీ కార్యకర్త, అంగన్‌వాడీ, ఆయా పోస్టులకు అర్హులైన గిరిజన మహిళలు దరఖాస్తులు చేసుకోవాలని సీడీపీవో సువర్ణమ్మ తెలిపారు. ఊబలగరువు, నిమ్మవీధిలో మినీ కార్యకర్త, పెదబయలు గ్రామంలో అంగన్‌వాడీ ఆయా మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు. గిరి వివాహిత అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. టెన్త్ ఉత్తీర్ణ, 2022 జూలై ఒకటి నాటికి 21 నుంచి 35 సంవత్సరాల వయసు గల అభ్యర్థినుల ధ్రువపత్రాలతో దరఖాస్తులను ఈనెల 13 సాయంత్రం ఐదు గంటలు లోగా స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో అందజేయలని ఆమె కోరారు.

కొయ్యూరు:యూ చీడిపాలెం పంచాయతీ బుగ్గిరాయి మినీ అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని సీడీపీవో విజయకుమారి తెలిపారు. టెన్త్ ఉత్తీర్ణత తప్పనిసరి, అదేగ్రామానికి చెందిన వారై ఉండటమే కాకుండా 21 నుంచి 35 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండాలన్నారు. వచ్చే నెల 13లోగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసి, వాటి ప్రతులను స్థానిక సీడీపీవో కార్యాలయంలో అందజేయాలని ఆమె కోరారు

గ్రామాల్లో పశువైద్య శిబిరాలు



పశువుకు వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

డుంబ్రిగుడ: కురిడి పంచాయతీలోని ఆంధ్రా-ఒడిశా సరిహద్దు గ్రామాలైన గోరాపూర్, పిత్తమరిగుడలో శనివారం పశుసంవర్థక శాఖ వైద్యాధికారి గౌతమ్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో సుమారు 305 పశువులు, ఎద్దులకు వ్యాక్సిన్ వేసినట్టు చెప్పారు. పశువ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

మార్కెటింగ్ సదుపాయంతో లాభాలు



సంస్థ బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు నూకరాజు తదితరులు

కొయ్యూరు: రైతులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడంతో లాభాలు పొందవచ్చని ఎంపీపీ బడుగు రమేష్ అన్నారు. శరభన్నపాలెంలో మాతోట రైతు ఉత్పత్తిదారుల సంస్థను ఆయన శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ఉత్పత్తులను విక్రయించుకోవచ్చన్నారు. సంస్థ ఎండీ లోతా పెద రాజుబాబు మాట్లాడుతూ మండలంలో కినపర్తి, పెదమాకవరం, నడింపాలెం, శరభన్నపాలెం, వెలగలపాలెం, బట్టపనుకుల పంచాయతీలకు చెందిన రైతులు సంస్థలో సభ్యులుగా ఉన్నారని చెప్పారు. రైతుల పండించే పంటలు కొనుగోలు చేస్తామన్నారు. సంస్థ ఏర్పాటుకు సహకరించిన గ్రామ స్వరాజ్య సమితి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులు ప్రకృతి సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జెడ్పీటీసీ సభ్యుడు నూకరాజు, గ్రామ స్వరాజ్య సమితి కార్యదర్శి రాము, వైఎస్సార్‌సీపీ నాయకుడు గొడ్డేటి మహేశ్, సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

గంజాయి, సారాకు దూరంగా ఉండాలి



గ్రామస్తుల సమస్యలు తెలుసుకుంటున్న ఎస్ఐ సంతోష్‌కుమార్



బోర్నగూడెం గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ మోహన్‌కుమార్

డుంబ్రిగుడ: గుంటగన్నెల పంచాయతీ జాకరవలస, గుంటగన్నెల గ్రామాల్లో ఎస్ఐ సంతోష్‌కుమార్ శనివారం పర్యటించి, సమావేశాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భూ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోనేలా గ్రామ పెద్దలు కృషి చేయాలని కోరారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దన్నారు. గంజాయి, సారాకు దూరంగా ఉండాలని సూచించారు.

రంపచోడవరం: బోర్నగూడెంలో ఎస్ఐ మోహన్‌కుమార్ శనివారం పర్యటించి, స్థానికులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.